


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 154 శుక్రవారం 6-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## మోదీ నివాసంలో ‘సిందూర్ మొక్క’

న్యూఢిల్లీ, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా



గురువారం ప్రధాని మోదీ తన అధికార నివాస ప్రాంగణంలో సిందూర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో మోదీ స్పందిస్తూ.. దేశంలోని మహిళల స్ఫూర్తికి, పరాక్రమానికి ఈ మొక్క గుర్తుగా ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల తాను గుజరాత్‌లోని కచ్‌కు వెళ్లినపుడు 1971 యుద్ధ సమయంలో అత్యంత ధైర్యం ప్రదర్శించిన మహిళల బృందం తనకు ఈ మొక్కను బహూకరించిందని చెప్పారు. ఢిల్లీలోని 7, లోక్‌కళ్యాణ్ మార్గ్ నివాసంలో ఆ మొక్కను నాటుతానని అప్పుడే వాళ్లకు మాట ఇచ్చానన్నారు. కాగా, ప్రపంచ పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి దేశం స్వప్రయోజనాలు పక్కనబెట్టి ముందుకు రావాలని ఓ వీడియో సందేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# పథకాలే ప్రచారాస్త్రాలు!

- ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఆదరణ పొందాలి
- అన్ని స్థాయుల నేతల సమన్వయంతో పనిచేయాలి: మీనాక్షి నటరాజన్
- మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్ పార్లమెంట్ పరిధి నేతలతో భేటీ

**హైదరాబాద్, జూన్ 5:** రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లి.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి ఆదరణను పొందాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్ పార్లమెం ట్ నియోజకవర్గాల పరిధి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం జరిగింది. మీనాక్షి మాట్లాడుతూ.. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసిన వారి కి కచ్చితంగా గుర్తింపు, గౌరవం దక్కుతుందనే భరోసానిచ్చారు. కొన్నిప్రాంతాల్లో పార్టీ సీనియర్లకు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల మధ్య కొంత సమన్వయ లోపమున్నట్టు గుర్తించినట్లు చెప్పారు. కాగా, జిల్లాల్లోని కొంతమంది ఉన్నతాధికారులు తమ మాటను ఖాతరు చేయడంలేదని.. దీంతో పార్టీ కార్యకర్తలకు సాయం అందించలేకపోతున్నామని మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ నేతలు మీనాక్షి దృష్టికి తెచ్చా రు. ఈ విషయంపై సీఎంతో చర్చించి చక్కదిద్దడానికి యత్నిస్తానని ఆమె హామీనిచ్చినట్టు తెలిసింది. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు సూటిగా వివరించాలన్నారు.

**మల్లు రవిపై చర్యలు తీసుకోండి..**

క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిపై చర్యలు తీసుకోవాలంటూ మీనాక్షి నటరాజన్, మహేశ్ గౌడ్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. అలంపూర్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడుతో సన్నిహితంగా ఉంటూ పెండింగ్ బిల్లులు ఇప్పిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారని.. తమ ను పట్టించుకోవట్లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. ఇటీవలే పార్టీలో చేరిన అచ్చంపేటకు చెందిన ఓ నాయకుడికి పదవి ఇవ్వడానికి పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్టు ఇప్పటికే ఆయనపై ఫిర్యాదులున్నాయి.

# రాష్ట్రంలోని సాంస్కృతిక సంస్థలకు మరింత ఊతం

### ఐసీసీఆర్‌తో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం



న్యూఢిల్లీ, జూన్ 5:

సాంస్కృతిక దౌత్యం, అంతర్జాతీయ సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవడం కోసం భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి(ఐసీసీఆర్)తో రాష్ట్రప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం, ఐసీసీఆర్ కార్యాలయంలో జరిగిన ఈ ఒప్పందంపై విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి, ఐసీసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మనీషా స్వామి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు సంతకాలు చేశారు. కార్యక్రమానికి ఐసీసీఆర్ డైరెక్టర్ జనరల్ నందిని సింగ్లా, ఏపీ భవన్ స్పెషల్ కమిషనర్ ఆర్జా శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ ఒప్పందంతో ఏపీలోని సాంస్కృతిక సంస్థలు బలోపేతం కావడంతో పాటు అంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచ సాంస్కృతిక రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యం ఈ ఒప్పందంతో మరింత ఇనుమడించనుంది.

# హైదరాబాద్‌లో రాఫెల్!

### - యుద్ధవిమానాల ఫ్యూస్‌లాజ్ తయారీకి - టాటా సంస్థతో దసో ఒప్పందం



**న్యూఢిల్లీ, జూన్ 5:** రాఫెల్ యుద్ధవిమానాలకు అవసరమైన ఫ్యూస్‌లాజ్‌ను(విమాన మధ్య భాగాన్ని) ఇకపై భారత్‌లోనే తయారు చేయనున్నారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎసఎల్) సంస్థ వీటిని తయారు చేయనుంది. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ విమానాల తయారీ సంస్థ దసో ఏవియేషన్‌తో టీఏఎసఎల్ 4 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఫ్యూస్‌లాజ్ తయారీ కేంద్రాన్ని టీఏఎసఎల్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. నౌకాదళానికి రాఫెల్ మెరైన్ జెట్లు అందజేయడానికి భారత ప్రభుత్వం ఫ్రాన్స్‌తో ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.64 వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. దాని ప్రకారం రాఫెల్ జెట్ల బాడీ ఉత్పత్తికి ఒక కేంద్రాన్ని భారత్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంది. దాన్నే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రంలో రాఫెల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూస్‌లాజ్ సహా కీలక సామగ్రిని తయారు చేస్తారు. విమానానికి ఫ్యూస్‌లాజ్ అత్యంత కీలకమైన భాగం. ఇది సిలిండర్ ఆకారంలో ఉంటుంది. విమానాల వినియోగాన్ని బట్టి ఫ్యూస్‌లాజ్‌ను డిజైన్ చేస్తారు. 2028 ఆర్థిక సంవత్సరానికల్లా ఫ్యూస్‌లాజ్ తయారీని హైదరాబాద్‌లో ప్రారంభించను న్నారు. నెలకు రెండు ఫ్యూస్‌లాజ్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాఫెల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఈ ఫ్యూస్‌లాజ్‌లను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయనుండడం ఇదే తొలిసారి. ఇది రక్షణ ఉత్పత్తుల తయారీలో ‘మేకిన్ ఇండియా’కు ఊతమిచ్చే ప్రాజెక్టు అని నిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లో తమ సరఫరా ప్రక్రియను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయాత్మక అడుగు వేసినట్లు దసో ఏవియేషన్ చైర్మన్ ఎరిక్ ట్రాపియర్ చెప్పారు. తమతో కలిసి పనిచేస్తున్న టీఏఎసఎల్‌కు కృతజ్ఞతలు చెప్పారు. భారత ఏరోస్పేస్ పరిశ్రమలో టీఏఎసఎల్ ప్రధాన సంస్థగా ఉందన్నారు.

# మూసివేసిన బడులను బడి బాటలో తెరిపించాలి

### టీపీజేఏసీ మహబూబాబాద్



**తొలిసామయం మహబూబాబాద్ జూన్ 5:**

తెలంగాణా ప్రోగ్రెసివ్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా విద్యా వ్యవస్థ పై ఫోకస్ పెట్టింది, జిల్లా లో ఉన్న ప్రైమరి స్కూల్స్, హై స్కూల్స్ పై నివేదిక ను ఆవిష్కరణ చేసింది, ప్రభుత్వబళ్ళు రోజు రోజుకు బలహీన పడుతున్నాయి, ప్రైవేట్ బళ్ళు భలోపేతం కావడానికి మూలాలు వెతికి ఏలా ప్రభుత్వబళ్ళను కాపాడు కోవాలి అనే సమాలోచన చేసింది, ఎన్ని బళ్ళు మూసివేశారు, వాటికి కారణాలు విశ్లేషణ చేసింది వాటి వివరాలు ఇలా ఉన్నాయి “ జిల్లాలో 2024 -25 విద్యా సం.లో విద్యార్థులు నమోదు కాలేదని కారణంగా 167 పాఠశాలను మూసివేశారు ఇందులోగిరిజన తండాలు, కోయగుంపు లలోనే 140 పాఠశాలలు ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా పూర్తిగా గిరిజన జనాభా అధికంగా గల జిల్లా.ఈ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నలుగురు గిరిజన శాసనసభ సభ్యులు ఉన్నారు.అయినను గిరిజన తండాలు, కోయగుంపులలోని పాఠశాలలే మూతపడటం శోచనీయం.ఐదు నియోజకవర్గాల శాసనసభ సభ్యులు తమ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత విద్యాసంస్థల వరకు విద్యాస్థితి గతులను సమీక్ష చేయకపోవడం వల్లనే బడులు మూత పడినవి మహబూబాబాద్ జిల్లాలోమూతపడిన 167 పాఠశాలలో..నియోజక వర్గాలవారీగా.. మహబూబాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలలో350 పాఠశాలలు ఉండగా 50 పాఠశాలలు మూసివేసినారు. డోర్నకల్ నియోజకవర్గంలోఏడు మండలాల్లో 329 పాఠశాలలు ఉండగా..78 పాఠశాలలను మూసేశారు. పాలకుర్తి నియోజకవర్గం లోని (తొర్రూరు,పెద్దవంగర) లో 82 పాఠశాలలు ఉండగా 12 మూసివేశారు.ఇల్లెందు నియోజకవర్గంలో (గార్ల బయ్యారం)లో 136 పాఠశాలలు ఉంటే 12 పాఠశాలలు మూత గురైనవి. ములుగు నియోజకవర్గం (గంగారం,కొత్తగూడ )లో 98 పాఠశాల ఉంటే 15 పాఠశాలలు మూతబడినవి

**మండలవారీగా పాఠశాలల సంఖ్య, మూతబడిన బడుల సంఖ్య వివరాలు.**

మహబూబాబాద్- (119)19
కేసముద్రం (65),8.
గూడూరు (93),11
ఇనుగుర్తి (28),8..
నెల్లికుదురు (55),4.
డోర్నకల్ (50),12..
కురవి (57),6.
మరిపెడ (100),36.
సీరోల్ (27),3.
నర్సింహులపేట (46),6
దంతాలపల్లి (29),6.
చిన్న గూడూరు (20),9
తొర్రూర్ (54),8.
పెద్దవంగర (32),4
గార్ల (59),9
బయ్యారం (77),3
కొత్తగూడ (62),8
గంగారాం (36),7..ఉన్నవి




ఈసారి బడి బాటలో మూసివేయబడిన 167 పాఠశాలల హాబిటేషన్స్ కు ఉపాధ్యాయులను బడి బాట కోసం డిప్యూటేషన్ చేస్తూ ఆయా పాఠశాలలో బడిఈడు పిల్లలు ఉంటే తల్లిదండ్రులను ఒప్పించి వారి కోరిక మేరకు సౌకర్యాలు కల్పించి ఆ పాఠశాలలను తెరిపించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా తరపున జిల్లా కలెక్టర్ గారికి జిల్లా విద్యాశాఖ వారికి శాసనసభ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈసారి బడి బాటలో మూసేసిన బడులు తెరిపించే ప్రణాళిక చేయకపోతే భవిష్యత్తులో మరొక 300పైగా పాఠశాలలను మూసివేసే ప్రమాదం ఏర్పడుతుంది. కావున జిల్లా విద్యలో అభివృద్ధి కావాలంటే గిరిజనులలో ముఖ్యంగా ఇప్పటికే మహిళల అక్షరాస్యత తక్కువగా ఉందనే విషయం అందరికీ తెలుసు కాబట్టి గిరిజన ప్రాంతాలలో మూసివేసిన బడులను జరిపించుటకు కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసి అమలుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాం

**మామిడాడల సత్యనారాయణజిల్లా కన్వీనర్**


**మైస శ్రీనివాసులు. స్టేట్ కో కన్వీనర్.**

**ఎస్కె. జానీ, ఎస్. విష్ణువర్ధన్, హెచ్ లింగ్య, పి లక్ష్మయ్య, బి. చైతన్య. జిల్లా కో కన్వీనర్స్.**

**తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టీపీ జేఏసీ ) మహబూబాబాద్.**

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### పలువురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, జూన్ 05:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## శర్మిష్ట పనోలికి మధ్యంతర బెయిల్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ట పనోలికి కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 10,000 పూచీకత్తు(బెయిల్ బాండ్) సమర్పించాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. ‘లా’ విద్యార్థిని అయిన 22 ఏళ్ల శర్మిష్టని కోల్‌కతా పోలీసులు గత వారం గుర్గాంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆమెను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ




**తొలియం, మహబూబాబాద్ జూన్ 5:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలభారత రైతు కూలి సంఘం ఏ ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నాకు అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాకాలం రుతుపవనాలు 10 రోజులు ముందుగానే మన రాష్ట్రంలోకి వచ్చాయి కానీ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సాగు ప్రణాళికని తగవిదంగా రూపొందించలేదని నాణ్యమైన విత్తనాల కంటే ముందే నకిలీ విత్తనాలు రైతులకు ప్రైవేటు వ్యాపారులు అంటగడుతున్నారని దీనిని వ్యవసాయ అధికారులు అరికట్టడంలో ప్రతి సంవత్సరం విఫలమవుతున్నారని రైతు సంఘాలు ప్రతి సంవత్సరం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు మేలుకొలుపుతున్నప్పటికీ కూడా యంత్రాంగం ఇప్పటికైనా యంత్రాంగం నాణ్యమైన విత్తనాలు ఎరువులు క్రిమిశాకాం ˇమందులు ప్రభుత్వమే ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని మిగతా ఇతర రైతులకు 75% సబ్సిడీ ద్వారా ప్రప్రభుత్వమే నేరుగా అందజేయ్యాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర జిల్లా నాయకు లు నందగిరి వెంకటేశ్వర్లు బండారి ఐలయ్య మోకాళ్ళ మురళీకృష్ణ ఎస్ కే బాబన్న బట్టు నాగేశ్వరరావు గుగులోతు సక్రు మైనం యాకన్న కొమురెల్లి సోమిరెడ్డి చింతా వెంకన్న గూడూరు లక్ష్మయ్య జుజ్జురి వెంకటనారాయణ మింగు భగవాన్ కుషిని బాబురావు గౌరీ భద్రయ్య చారి హరీష్ భువనగిరి మధు మాదారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ సంఘాలు స్పందించాలి

**- ఇంకెవ్వరు ఇతర జర్నలిస్టుల నోటికాడి బువ్వను గుంజుకోకుండా, అధికారులకు సిఫారసు చెయ్యాలి**

**- హై కోర్ట్ ఆర్డర్ పై అధికారులు గౌరవించి స్పందించాలి**

“తొలి సమయం, మహబూబాబాద్ మే 3: డీపీఆర్ వో కార్యాలయంలో పెద్ద సంఘాలతో పాటు చిన్న చితక సంఘాలు నమోదు అయ్యాయి, వీళ్ళందరూ మానుకోట జర్నలిస్టుల సంక్షేమ కోసం పనిచేస్తా మంటూ జర్నలిస్టులను తమ సంఘాలు సభ్యత్వం ఇస్తున్నారు సంఖ్యను పెంచుకుంటున్నారు, జర్నలిస్టులు కూడా ఏ సంఘము లో చేరితే ఇందిరమ్మ ఇండ్లు, డుబుల్ బెడ్ రూమ్ లు నీవేషణ స్థలాలు వస్తాయి, అనే కోణం లోనే ప్రధానంగా రెండు సంఘాల్లో అగ్గి పెట్టెల్లో పుల్లలు ప్యాక్ అయ్యినట్లు గా చేరుతున్నారు, ఎందుకు చేరుతున్నారో ఆ ఫార్ములా తెలియనిది కాదు”ముక్యంగా రెండు సంఘాల్లో ఓ ప్రాధాన సంఘ నాయకుడు మాత్రం జర్నలిస్టుల తరుపున మాట్లాడే ఆ నాయకుడు మినీ ఎమ్మెల్యే లేవల్లో కటింగ్ లు ఇస్తుంటాడు,అధికార, ప్రతిపక్ష నాయకులు, ఎమ్మెల్యేలు ఎంపిలు కలెక్టర్స్,ఎమ్మెల్సీ ను కలిసి ఆలింగన,కరచాలన సందర్భాలను హిపోక్రసి తో కూడుకున్న ఫ్రెండ్లీ సంభాషణలను సెల్ ఫోన్ లో భలే బందిస్తాడు, క్షణం కాలంలోనే సోషల్ మీడియాలో వైరల్ చేస్తాడు, అన్న ఫాలోయింగ్ కు ఫిదా అయిన పార్ట్ టైం జర్నలిస్టులు ఫేక్ జర్నలిస్టులు గ్రామ గ్రామం నుంచి అన్న సంఘము లో అగ్గిపెట్టె పుల్లల వలె ప్యాక్ అవుతారు. అన్నకు ఫిదా అయితే చాలు పందిని నందిగా చేస్తాడు అనే బలమైన ప్రచారం సోషల్ మీడియా వేదికగా చేసుకున్నాడు, ఒక్కసారి కాదు ఎన్ని సార్లు అవినీతికి పాల్పడినా.. అన్నా అంటే చాలు నేను ఉన్నాను అంటూ అధి కారులను ప్రజా ప్రతినిధులను, మానేజ్ చేస్తాడు అనే నమ్మకం సర్వత్రా వైరల్ అవుతోంది. జర్నలిస్ట్ ల్లో నిజమైన జర్నలిస్టుల ఉనికికిని ఇబ్బంది పెట్టించడానికి స్క్రాబ్ జర్నలిస్టుల ను ప్రోత్సహిస్తూ.. రాయితీల దెబ్బకొట్ట గలడు, ఆ పాపం నాది కాదు అంటూ నక్క వినయం తో కూడిన అందమైన అబద్దం ఆడగల నేర్పరి..ఓ జర్నలిస్ట్ కు ఇంకో ప్రాధాన పత్రిక సాక్షి స్టాఫ్ రిపోర్టర్ చేసిన అన్యాయం మాత్రం సభ్యసమాజమే కాదు మొత్తం జర్నలిస్ట్ వ్యవస్థకే సవాల్ గా నిలుస్తోంది,ఎక్కడ ఏ జిల్లా లో పనిచేస్తే అక్కడ ప్లాట్ దొబ్బుడు తతంగానికి అలవాటు పడ్డ ఆ లుచ్చాగాడు,నేరుగా అవకాశాన్ని ఉఎ ఇంకో జర్నలిస్టు పొట్టగొట్టి తన కాతాలో వేసుకున్నాడు,ఈ స్టోరీ గత రెండు సంవత్సరాలనుండి నడుస్తోంది, జిల్లా కోర్ట్ కు వెళ్ళింది, ఆ తర్వాత హై కోర్టుకు వెళ్ళింది,కోర్ట్ కూడా అన్యాయం జరిగిన జర్నలిస్టు



కు నీవేషణ స్థలం ఇచ్చేయాలి అని ఆర్డర్ కాపీని అధికారులకు ఇచ్చింది,దొంగ ఎవ్వరు అనేది సంఘాలకు తెలుసు అధికారులకు తెలుసు, కాని ఎంగిలి కూడుకు ఆశపడి అక్రమంగా ఒక్కసారి కాదు ఏకంగా 4ప్లాట్స్ కొట్టేసాడు,అని ఆ దారాలతో తెలిసినా ఆ దుర్మార్గుడి పై ఇంతవరకు చర్యలు లేవు, రాక రాక ఒక్కసారి అవకాశం వచ్చిన నోటికాడి అన్నాన్ని ఎగురేసుకోని పోయిన అక్రమ రిపోర్టర్ పై సంఘాలు కనీసం స్పందించాలి, బావితరాల జర్నలిస్ట్ వ్యవస్థ కు ఆదర్శనంగా ఉండాలని, అన్యాయం జరిగిన జర్నలిస్టు కోరుకుంటున్నాడు

# భూ సమస్యలు ఉన్నవారు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్



**తొలి సమయం తొర్రూరు జూన్ 05**

తోరూర్ మండలం కర్కాల గ్రామంలో ఈరోజు నిర్వహించిన భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం రెవెన్యూ సదస్సులలో భాగంగా అమ్మాపురం కర్కాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గడీల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో రెండు టీములుగా ఏర్పాటయ్యి డిప్యూటీ తహసిల్దార్ కర్కాల గ్రామంలో తహసిల్దార్ టీం అమ్మపురం గ్రామంలో రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూ సమస్యలు ఉన్నవారి వినతులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నుండి పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం చేపట్టిందని... భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు భూ సమస్యలు ఉండి అందుబాటులో లేనివారు గ్రామపంచాయతీలో కానీ తహసిల్దార్ కార్యాలయంలో కానీ మీ వినతులను అందజేయవచ్చని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్, రెవెన్యూ కార్యాలయ సబార్డినేట్ దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, వనిత, జ్యోతి, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిలాధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట వేడుకలో విగ్రహప్రతిష్టపన

**వేడుకల్లో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న**

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**తొలి సమయం తొర్రూరు జూన్ 5**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలానికి చెందిన బానిగండ్లపాడు గ్రామంలో గురువారం ఎంతో భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి సహిత శిలాధ్వజ శిఖర సహిత పరమేశ్వర, సుబ్రహ్మణ్య, గణపతి సహిత ఆదిత్యాది నవగ్రహ జంట నాగుల విగ్రహాలతో పాటు అశ్వత్థ వృక్షాల ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు..ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి భట్టి నందిని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఈ గ్రామం నాకు వ్యక్తిగతంగా చాలా దగ్గర. మా అత్తగారు ఈ ఊరిలోనే జన్మించారు. అలాంటి గ్రామంలో జరుగుతున్న పవిత్ర కార్యక్రమానికి హాజరై దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. నా జీవితంలో ఆధ్యాత్మికతకు ఎంతో ప్రాధాన్యం ఉంది. దేవాలయాలు మనకు శక్తిని స్తుంది, మార్గనిర్దేశం చేస్తుంది. ఈ దేవాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా అని తెలియజేశారు..భట్టి నందిని వ్యాఖ్యానిస్తూ.. ఈ గ్రామం అభివృద్ధిలో శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం. గ్రామ అభివృద్ధికి వారి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఈ ఆలయ ప్రతిష్ఠలో కూడా వారి సహకారం ఎంతో ఉంది. ఇలాటి ఆధ్యాత్మిక కేంద్రముల ద్వారా సమాజం సత్సంప్రదాయాలను నిలుపుకుంటుంది. ఇక్కడి ప్రజల భక్తి చూసి హృదయం ప్రసన్నమైంది అని అన్నారు..ఝాన్సి రాజేందర్ రెడ్డి



తెలిపారు.. ఇది నా సొంత గ్రామం. ఇక్కడ ఎన్నో సేవ కార్యక్రమాలు చేసాము సేవ చేయాలన్న ఆశ చాలా కాలంగా ఉంది. ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయం చేయడం, నా ఊరికి సేవ అందించడం జీవితంలో ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధించవచ్చు. నా ప్రయత్నం కొనసాగుతుంది అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజల్లో, హోమ మహోత్సవాల్లో భాగమై భక్తిశ్రద్ధలు చాటారు. చివరిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది..

# పేదింటిపెళ్ళికి 20,000 రూ.ఆర్థిక సహాయం

## SRR ఫౌండేషన్ చైర్మన్ 'పరుపాటి శ్రీనివాస్ రెడ్డి'.



**తొలి సమయం రాయపర్తి జూన్ 5**

రాయపర్తి మండల కేంద్రం కేసీఆర్ కాలనీలో.తన క్లాసుమేట్ అయిన కోట బిక్షపతి కూతురు హేమలత – శివ వివాహం ఈ రోజు జరుగుతుండగా, నూతన వధువరులను ఆశీర్వదించి, SRR ఫౌండేషన్' ఆధ్వర్యంలో 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన. SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం అత్యంత ప్రతిష్టాత్మకమైనది



తొలి సమయం, మహబూబాబాద్: జూన్ 5:

బుధవారం బయ్యారం మండలం గౌరారం రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న సదస్సును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం–అని, భూ సమస్యలు పరిష్కారానికి మంచి పథకం ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు,ఈ సదస్సులో సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి సూచించారు, ధరకాస్తు ఇవ్వడం కోసం వచ్చే వారికి కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని అన్నారు, రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక తాహిసిల్దార్ నాగరాజు, ఉన్నారు.

## రైతులు సమస్యలను లిఖితపూర్వకంగా

# రైతు సదస్సులో ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 5:**

గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, చిన్న గూడూరు మండలం జయ్యారం, కురవి మండలం నేరేడ, సుదనపల్లి గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సుల ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం 2025, అని, ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు,కావున భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటుందని అన్నారు,రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని ఆయన సూచించారు.

# నిత్యావసరాల వితరణ

**సరుకులు పంపిణీ చేసిన జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు**



**తొలిసమయం, జూలూరుపాడు జూన్ 05:**

మండలంలోని భోజ్యాతండా గ్రామ పంచాయతీ పుల్లుడు తండాకు బాదావత్ శాంతి ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైంది. బాధితురాలు శాంతికి జేపీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులను, మెడిసిన్ కి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని, పిల్లల చదువు విషయంలో సహాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్, సాయి, ఉదయ్, రాకేష్ పాల్గొన్నారు.

# బక్రీదు పండుగ సజావుగా జరుజరుపు కోవాలి, అందరు సహకారం చెయ్యాలి..

## జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 5 :** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరిం చుకొని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి,లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధంగా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించుకోవాలి కానీ వివాదాలకు చోటియ్యరాదన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేఎ చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, ఆర్డీవో సాయి చరణ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు డోర్నకల్ మరిపేడ పి శాంత కుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, సంబంధిత మైనారిటీ అధికారులు పాల్గొన్నారు.

### DTH, Jio, Airtel లాంటి కార్పొరేట్ సంస్థల కారణంగా

# కేబుల్ టీవీ నడపలేని పరిస్థితిలో కేబుల్ టీవీ ఆపరేటర్లు

## ప్రభుత్వం ఆదుకోవాలని ఎదురుచూపులు

**తొలి సమయం తొర్రూరు జూన్ 5**
కార్పొరేట్ సంస్థలకు దీటుగా పెట్టుబడి పెట్టలేక ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేక గ్రామాల్లో ఉన్న కేబుల్ కనెక్షన్లు పోయి ఆర్థికంగా భారమైన కూడా బ్రతుకుతెరువు కోసం కేబుల్ టీవీ ని నడిపిస్తున్నాము, కానీ ప్రభుత్వం వారు అందరికీ అన్ని రాయితీలు ఇచ్చి పేదవారికి ఉచిత కరెంటు ఇచ్చి, పేదవారికి వినోదం, సమాచారం అందించే కేబుల్ టీవీ నెట్వర్క్ లపై మాత్రం ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా, ప్రజా ప్రభుత్వంలోని విద్యుత్ శాఖ వారు పోల్ టాక్స్ కట్టమని మాపై వత్తిడి తెస్తున్నారు,అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల ఆర్థిక శక్తి మేరకు నెలవారి బిల్లులు తీసుకుంటూ జీవనం సాగిస్తున్న మాపై పోల్ టాక్స్ వేస్తే మేము కేబుల్ నెట్వర్క్ లు నడపలేక మా కుటుంబాలు రోడ్డున పడతాయి, అలాగే కేబుల్ టీవీ నమ్ముకుని తక్కువ ధరకే కేబుల్ కనెక్షన్ పొందుతున్న ప్రజలకు వినోదం దూరమవుతుంది. కుటుంబ పోషణే భారమైన గడ్డు పరిస్థితుల్లో కేబుల్ టీవీని నమ్ముకుని కుటుంబాల్ని సాదుకు ంటున్న మాపై విద్యుత్ అధికారులు కక్ష కట్టినట్టు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా గ్రామీణ ప్రాంతాల్లో కేబుల్ టీవీని లేకుండా చేసి కార్పొరేట్ కంపెనీ చేతుల్లో పేద ప్రజల వినోదాన్ని తాకట్టు పెట్టాలని మాపై పోల్ ట్యాక్స్ వేసి గ్రామీణప్రాంతాలలో నెట్ వర్కులు లేకుండా చేసి,తరువాత కార్పొరేట్ కంపెనీలకు పేద ప్రజల వినోదాన్ని తాకట్టు పెడుతున్నారు, ఈ చర్యల ద్వారా ఆపరేటర్ల జీవనోపాధి కోల్పోవడమే కాకుండా పేద ప్రజలకు వినోదం భారమై, ప్రజల్లోప్రభుత్వానికి అపవాదు వచ్చే ప్రమాదం కూడా ఉంది, కరెంటు పోల్లకు కేబుల్ టీవీ వైర్లు కట్టడం వల్ల ఇలాంటి నష్టం లేకున్నా అదనపు ఆదాయం అంటూ పేద ప్రజలకు వినోదాన్ని దూరం చేసే ఈ చర్య ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యుత్ శాఖలోని కొంతమంది అధికారులు చేస్తున్న ప్రయత్నాల్ని దయామ యులైన తమరు మంచి మనసుతో ఆలోచించి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పోల్ టాక్స్ ను,రద్దు చేయిస్తారని నియోజకవర్గ ఆపరేటర్లు అందరము తమరిని వేడుకుంటున్నాం

# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ కు కేబినేట్ ఆమోదం

**కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆర్థికవేత్త, - మాజీ ఆర్బిఐ గవర్నర్, మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ పేరు**

**ముఖ్యమంత్రి రేవంత్ కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు - ప్రపంచ స్థాయిలో మారుమోగనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి**

**ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు**

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 5:**
ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.



**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**
సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది.

**యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు**
యూజీ ( బీఎస్సీ ) ప్రోగ్రాంలో జియాలజీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ జియో ఫిజిక్స్ , జియో కెమిస్ట్రీ పి జి (ఎం ఎస్ సి , ప్రోగ్రాంలో రియాలోజీ , ఎన్విరాన్మెంటల్ సైన్స్ డియో ఫిజిక్స్ జియో కెమిస్ట్రీ,పి హెచ్డి యూజీసీ నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న మైనింగ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ , మరియు ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ %డ% ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లలో ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

**మంత్రి తుమ్మల కృషి....**
మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

**యువతకు ఉద్యోగం...**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

**దేశ స్థాయిలో ఖ్యాతి...**
భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు.

## పార్థివదేహానికి నివాళులు అర్పించిన సంపెట రాము గౌడ్



**తొలి సమయం దంతాలపల్లి జూన్ 5**
దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన యాసారపు సమ్మయ్య మరియు తెలంగాణ ఉద్యమకారుడు ఎండి కాజా మియా సతీమణి సాబేర బేగం అనారోగ్యంతో చనిపోవడం జరిగినది. బాధితుల ఇంటికి వెళ్లి పీఏసీ చైర్మన్ సంపేట రాము గౌడ్ వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చాడు. ఈ కార్యక్రమంలో అభినవరెడ్డి రామ్ లాల్ యాదగిరి రెడ్డి మంచు అశోక్ సంపేట సురేష్ సంపిట విష్ణు కంతం తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి

**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 5:**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టుల క్యాడర్ ఉన్నట్లు నిఘా సమాచారం మేరకు సైనిక దళాల ఆపరేషన్ నిర్వహించినట్లు విశ్వాసనీయ సమాచారం మావోయిస్టులు, ఉమ్మడి దళాల మధ్య ఉదయం నుంచి ఎదురుకాల్పులు జరిగినట్లు సమాచారంఈ మేరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోల అగ్ర కమాండర్ నేత సింహాచలం అలియాస్ సుధాకర్ మృతి చెందారుమావోయిస్టు అగ్ర నేత సుధాకర్ తలపై రూ.50 లక్షల రివార్డుసుధాకర్ స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంగా తెలుస్తోంది

## భూభారతి రెవెన్యూ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

### మాజీ జెడ్పిటిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 05.**
తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక అధ్యయనాలు, సమీక్షలు జరిపి కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతుల భూవివాదాల పరిష్కారానికి, మరియు ఈ చట్టం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. గురువారం కామేపల్లి మండలం బండిపాడు రాయి గూడెం రిక్కితండ రెవిన్యూ పరిధిలో జరిగిన భూభారతి రెవిన్యూ చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సమస్యల కొరకు తీసుకువచ్చిన ధరణి చట్టం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటి స్థానంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి, కొత్తగా భూభారతి చట్టాన్ని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి తీసుకొచ్చిందని, దీనివలన భూ వివాదాలు సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి, కొన్ని దశాబ్దాలుగా పెండింగులో ఉన్న గ్రామకంఠం సమస్యలు కూడా ఈ చట్టంతో శాశ్వతంగా తీరనున్నాయని, పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించడం జరుగుతుందని, ప్రతి వ్యక్తికి ఉన్నట్లే వారి భూమికి ఆధార్ నెంబర్ లాగా భూధార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్త పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వేనెంబర్ కు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ప్రతి నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా ట్యాగింగ్ వేసి భూమి సరిహద్దుల్ని కూడా నిర్ణయించే అవకాశం ఉందని, దీనివలన భూమి ఆక్రమించబడటం గానీ, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడం గాని కి కూడా ఎలాంటి అవకాశం ఉండదని చట్టం యొక్క ప్రయోజనాలను వివరించారు. మీ దగ్గరకు వచ్చిన అధికారులకు భూమికి ఎలాంటి సమస్యలు ఉన్నా దరఖాస్తులు ఇవ్వాలని, పరిష్కారం కేవలం 60 రోజులలో లభిస్తుందని, గతంలో ఏర్పడిన ధరణి చట్టం కొంతమందికే ప్రయోజనం చేకూర్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పారదర్శకంగా, శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీయుద్దీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీను, రైతులు గుగులోతు రవి ఉబ్బని నాగార్జున చిన్న పోయిన కృష్ణ సత్తి చిట్టిబాబు, ఉబ్బని ప్రసాదు చిన్న పోయిన సత్యం కానబోయిన వెంకట్ రాములు శివుడు తదితర రైతులు పాల్గొన్నారు

## గాంధీ భవన్‌లో వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో

## పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య




**తొలి సమయం వరంగల్ జూన్ 5**
టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా టి యు డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు మొహమ్మద్ సాజిద్ పాషా



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

వరంగల్ జిల్లా కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా జడ్జి శ్రీమతి వి.బి నిర్మల గీతా అంబా, హనుమకొండ జిల్లా జడ్జి డాక్టర్ కె పట్టాభి రామారావుతో కలిసి మొక్కల నాటింపు కార్యక్రమంలో పాల్గొన్న %ఖఔజీఖీ% ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కోశాధికారి మహమ్మద్ అమీర్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వరంగల్ జిల్లా కార్యదర్శి సాయి కుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి శ్రీమతి క్షమా దేశ్‌పాండే, అలాగే వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల కోర్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## కరాటే విజేతలను అభినందించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

ఉత్తరాఖండ్ రాష్ట్రం, హరిద్వార్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన హనుమకొండ జిల్లా %దీవీ=% కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కుమతి, కటాస్ విభాగంలో విజేతలుగా నిలిచిన 6 మంది విద్యార్థులను ఎంపీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... ఆత్మరక్షణ కొరకు కరాటే తప్పనిసరని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. బాలికలు చదువుతో పాటు,వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ఎంపీ అన్నారు.ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. శిక్షణ కల్పిస్తున్న కరాటే మాస్టర్ లను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కరాటే రిఫరి సంతోష్, మరియు కరాటే కోచ్ లు గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అధికారులు హనుమకొండ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత,జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డ శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ అస్వస్థత సచివాలయంలో కళ్ళు తిరిగి పడిపోయిన మంత్రి కొండా సురేఖ




**తొలి సమయం వరంగల్ జూన్ 5**

విరామం లేకుండా గత కొద్ది రోజులుగా వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలకు హాజరు కావడం, ఈ రోజు(గురువారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు పీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొగ్రాంలో పాల్గొనడం అటు తర్వాత సచివాలయంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి హాజరు అయ్యేందుకు అవసరమైన డేటాను అధికారుల నుంచి సేకరిస్తున్న నేపథ్యంలో సకాలంలో ఆహారం తీసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలోనే మంత్రి కొండా సురేఖ సచివాల ుంలో స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారు. అయితే, ఎటువంటి ఆందోళన అక్కర్లేదని వైద్యులు స్పష్టం చేశారు.అనంతరం అక్కడే వైద్యులు ప్రథమ చికిత్సను మంత్రికి అందించారు.విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి చెంతకు వచ్చి పరామర్శించారు.కొద్ది సేపు మంత్రి వద్దనే ఉండి ఆమె యోగక్షేమాలు సీఎం వైద్యులను అడిగి తెలుసుకోగా ఒకటి, రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు ముఖ్యమంత్రి కి చెప్పారు. కాగా,ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని, ఇంటికి వెళ్ళి రెస్ట్ తీసుకోవాలని మంత్రి సురేఖకి సీఎం సూచించారు.ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ విశ్రాంతి తీసుకునేందుకు తన హైదరాబాద్ నివాసానికి వెళ్ళారు.కాగా, ఈ విషయం మీద తన వరంగల్ ఈస్ట్ నియోజకవర్గవాసులు, జిల్లాకు చెందిన వారు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు.గత కొన్ని రోజులు బిజిబిజి షెడ్యూల్ నేపథ్యంలో ఆహారం సకాలంలో తీసుకోకపోవడంతోనే ఇబ్బంది తలెత్తిందని సురేఖ చెప్పుకొచ్చారు.ప్రస్తుత పరిస్థితుల సందర్భంగా తన ఆరోగ్య నిమిత్తం వాకబు చేసిన మిత్రులు, సోదరులందరికీ మంత్రి సురేఖ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలి

### ధర్మసాగర్ మండలం ముప్పారం లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

హనుమకొండ: ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని 17 వ నెంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల బియ్యం వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఏయే సమయంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయి, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పుల కార్డులు ఉన్నాయా అని డీలర్ కందుకూరి కమల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాప్ కు వచ్చిన బియ్యం బస్తా లను పరిశీలించారు. రేషన్ బియ్యం తీసుకునేందుకు అక్కడికి వచ్చిన కార్డుదారులతో కలెక్టర్ మాట్లాడారు.గత నెలలో వచ్చిన సన్న బియ్యన్ని తీసుకున్నారా, ఎన్ని కిలోలు తీసుకున్నారు, సన్న బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అందజే యాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం,ఎంపీడీవో అనిల్ కుమార్,నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు దరఖాస్తు చేస్తుండగా రెవెన్యూ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, ఆన్లైన్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా అర్జీల స్వీకరణకు ఏర్పాటు చేసిన వివిధ సహాయక కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల గురించి అధికారులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, ఎంపీడీవో అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య - ధర్మసాగర్ మండలం సయ్యద్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

హనుమకొండ: ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి పరిధిలోని సయ్యద్ నగర్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా వాటిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, నిర్మాణ సామగ్రిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారని, ఎప్పటిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటారని లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.బుధవారం వరంగల్ జిల్లా సంగె%శీ% మండలంలోని కాపులకనపర్తి , పల్లారుగూడెం గ్రామాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు గురువారం కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా భూసమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ,తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు.రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# యువతి,యువకులు,డగ్స్ కు దూరంగా ఉండి దేశ బంగారు భవిష్యత్తుకు సహకరించాలి

**తొర్రూర్ ఎస్సై జీ ఉప్పెందర్, మంగళపెల్లి హుస్సేన్**



**తొలి సమయం మహబూబాబాద్ జూన్5:**

తొర్రూర్ డివిజన్ లో గురువారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు కలిసి ఈ రోజు పోలీస్ స్టేషన్ లో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, త్వరలో డివిజన్ స్థాయి లో డ్రగ్స్ పై యువతి యువకులకు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో, తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, గొల్లపల్లి మహేష్, మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ టీం సభ్యులు గార వీరస్వామి, ఖమ్మం పాటి రాంబాబు,శ్రీనివాస్ గౌడ్, తండా రవి, తదితరులు పాల్గొన్నారు,

# ర్యాంకు సాధించిన హంసికకు అభినందనలు

**తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**

ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ నిర్వహించిన అడ్మిషన్ యూజీ టెక్నికల్ కోర్సెస్ (బిటెక్,బిఎస్ బిఎస్ఎస్ ప్రోగ్రాం 2025) లో అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని పందిరి హంసిక ఆల్ ఇండియా ర్యాంకు 8048 సాధించింది. హంసిక జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి, జి బి ఆర్ లెర్నింగ్ ట్రీ ప్రిన్సిపల్ పి వి భారతీ దంపతుల కుమార్తె. యూనివర్సిటీలో మంచి ర్యాంకు సాధించిన "హంసిక'ను జిబిఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి, డైరెక్టర్లు బి రత్నారెడ్డి,డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాధ రెడ్డి, గొలుగూరి జగన్నాథరెడ్డి అభినందించారు.

# సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట**

హైదరాబాద్‌లోని సెక్రటిరియేట్‌లో నియోజకవర్గానికి చెందిన సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జారె మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు గురువారం అందజేశారు. సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను ఈ సందర్భంగా జారె కోరారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని పేర్కొన్నారు.

# మద్దికొండలో రెవెన్యూ సదస్సు

**అశ్వారావుపేట**

మండల పరిధిలోని మద్దికొండ గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరంచేందుకు ఈ సదస్సులను చేపట్టింది. ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలకు నిర్దేశించబడిన దరఖాస్తుఫారంలో దరఖాస్తు చేసుకొని వాటి పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులో అధికారులకు అందజేశారు. ఈ క్రమంలో పలువురు అధికారులకు సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను సమర్పించడం జరిగింది.

# పశువుల రవాణాపై శంషాబాద్ డిసిపి రాజేష్ తనిఖీ

**షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ పరిశీలన**



ఫరూక్ నగర్ ఈద్గా, పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అధికారి బక్రీద్ పండుగకు సన్నాహకంగా జంతువుల రవాణా నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించడానికి శంషాబాద్ డిసిపి రాజేష్ మరియు షాద్‌నగర్ ఎసిపి ఎస్ లక్ష్మీనారాయణ రాయికల్ టోల్ ప్లాజా, చెక్‌పోస్ట్ పరిశీలించారు. అదేవిధంగా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణాలను తనిఖీ చేశారు. ఈ సందర్శనలో రిసెప్షన్, రికార్డులను సమీక్షించారు, సిబ్బంది, అధికారుల క్వార్టర్లను తనిఖీ చేశారు. మరియు దర్యాప్తు విధానాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై పీఎస్ఐలకు సూచనలు అందించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు జరుపుకునే ఫరూక్ నగర్ ఈద్గా వద్ద పరిసరాలను పరిశీలించారు. అధికారుల వెంట సిఐ విజయకుమార్ తదితరులు ఉన్నారు..

# జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య - హనుమకొండ లోని జేఎన్ఎస్ లో ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు**




**తొలి సమయం వరంగల్ జూన్ 5**

హనుమకొండ: జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలను నిర్వహించారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న క్రీడాకారులు భవిష్యత్తులోనూ క్రీడాంశాల్లో ప్రతిభను చాటుతూ కొనసాగాలన్నారు. క్రీడాకారులుగా రాణించడం ద్వారా భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో విద్యా, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యా ఉద్యోగ అవకాశాలు స్పోర్ట్స్ కోటాలో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంతకుముందు కంటే ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో వివిధ క్రీడాంశాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లా యువజన, క్రీడాధికార సంస్థ, వివిధ క్రీడా అసోసియేషన్లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అధిక సంఖ్యలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 36 రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రతి చిన్నారి ఏదో ఒక క్రీడాంశాలలో పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో కోచ్ లు , రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేశారని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వంతో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, టీం స్పిరిట్, ఏకాగ్రత అలవడతాయన్నారు. తద్వారా బావి జీవితంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలతో పాటు జిల్లా యువజన క్రీడాధికార సంస్థ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తారని, చిన్నారులకు ఇష్టమైన, ఆసక్తి ఉన్న క్రీడాంశాలలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విద్యతోపాటు క్రీడల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించినట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తయారవుతారని అన్నారు. ఇటీవల నిర్వహించిన సీఎం క పోటీల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. డీఎస్సీ ఆధ్వర్యంలో జిమ్నాస్టిక్ హాల్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ మరమ్మతు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 1.30 కోట్ల నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకున్న చిన్నారులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, క్రీడల్లో రాణించే విధంగా కృషి చేసిన కోచ్ లు, అసోసియేషన్ల ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో ఎక్కువమంది పాల్గొనే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో రాణించే తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జేఎన్ఎస్ స్టేడియం అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు.అనంతరం వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బహుమతులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్యాం ప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లిల్లీ ఫ్లోరెన్స్, వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు యాదిరెడ్డి, కోచులు నరేందర్, శ్రీమాన్, ఎండి అఫ్జల్, జీవన్ గౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్, దేవిక, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనా**

**తొలి సమయం వరంగల్ జూన్ 5**

రాణి రుద్రమ దేవి మహిళ భవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని..మహిళా సాధికారత కోసం సీఎం రేవంత్ రెడ్డి,ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు తెలిపారు గురువారం రోజున 61 వ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ నగర్ లో రూ.22.60 లక్షలతో నిర్మించిన రాణి రుద్రమ దేవి మహిళా భవన్ ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అందరూ ఐకమత్యంతో అనతికాలంలోనే మహిళా భవనాన్ని నిర్మించి ఆదర్శంగా నిలిచారన్నారు.ప్రతి కాలనీలో కూడా అభివృద్ధి పై ప్రతినిధులకు కాలనీ వాసులు సహకరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ప్రతి కాలనీలలో కాలనీ అభివృద్ధి కమిటీలు అవసరమని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.గతంలో 50 లక్షలు పై చిలుకు నిధులు రాని 61 వ డివిజన్ కి దాదాపు 3 కోట్ల పై నిధులు కేటాయించి సీసీ రోడ్లు / సీసీ డ్రైన్ నిర్మాణాలు చేపట్టామని గుర్తు చేశారు



.అర్థవంతంగా నిలిచిపోయిన కాజీపేట బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకు వెళ్లి 14 కోట్ల నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని గతంలో జరిగిన అభివృద్ధి గడిచిన 16 నెలలుగా జరిగిన అభివృద్ధి పనులపై తేడా గమనించాలని సూచించారు.డివిజన్ లలో సిబ్బంది కొరత ఉందని స్థానికులు కోరగా ఇటీవలే కౌన్సిల్ లో తీర్మానం చేసి పంపామని రానున్న వర్షాకాలంనాటికి సరిపడా సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు.తమ కాలనీలో అభివృద్ధి కోసం కృషి చేసిన సందర్భంగా కాలనీ పెద్దలు,అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువతో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ బాధ్యత కుటుంబాలను పరామర్శించారు



**తొలి సమయం వరంగల్ జూన్ 5**

ఈ రోజు ఉదయం 34వ డివిజన్‌కు చెందిన వేటూరి దేవేందర్ నివాసంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్రమైన అగ్నిప్రమాదం జరిగింది. ఇంటి పూర్తిస్థాయి సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించడంతో ఇంటిలోని వస్తువులు, అలమారాలు, దుస్తులు,ఫర్నిచర్ మొదలైనవి పూర్తిగా కాలిపోయాయి.ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న వెంటనే వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని దగ్గర నుండి సమీక్షించారు.మంటల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించిన తరువాత, వెంటనే స్థానిక ఎమ్మార్వోకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కుటుంబానికి అత్యవసరంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.పరామర్శ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి పూర్తిగా మద్దతుగా నిలుస్తాం.తక్షణ సాయం కల్పించడంతో పాటు,అని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు బజ్జూరి అంజయ్య, భత్తుల రామకృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు మరియు స్థానికులు పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారుబాధిత కుటుంబానికి పూర్తిగా మద్దతుగా నిలుస్తాం. తక్షణ సాయం కల్పించడంతో పాటు,అని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు బజ్జూరి అంజయ్య, భత్తుల రామకృష్ణ గారు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు మరియు స్థానికులు పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారు.